17వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 22 జనవరి 2024 | పేజీలు : 8




## నేడు అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ

మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 21)ః

అయోధ్య రామ మందిర చారిత్రాత్మిక రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సంధర్భంగా నేడు ఉదయం పది గంటలకు వీఆర్‌ఫర్ యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మణికొండ పైప్‌లైన్ రోడ్ లో గల లేబర్ అడ్డా వద్ద భక్త జనులందరికి ముగ్దులయ్యే విధంగా భజన కీర్తనలు వినిపిస్తూ విచ్చేసిన భక్తులందరికి నుదుటన కుంకుమ తిలక దారణ కావిస్తూ, కొవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉచితంగా పూజా ప్రసాదం ప్యాకెట్లు వితరణ మరియు న్యూట్రిషణ్ పుడ్ ప్యాకెట్లు భక్తులందరికి ఉచితంగా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతి ఒక్కరు సదావకాశాన్ని ఉపయోగించుకొవాలని శ్రీరాముని దీవెనలు గైకొనాలని ట్రస్టు సభ్యులు తెలిపారు.

# మా కేర్ హాస్పిటల్ ప్రారంభం

## ఆరంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 21);

బాలాపూర్ చౌరస్తాలో మా కేర్ ఆసుపత్రి నీ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మహేశ్వర నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ కరుణానిధి తో పాటు డిఆర్డిఎల్ సూర్యనారాయణ సులోచన దంపతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మా కేర్ హాస్పిటల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతా రెడ్డి తో పాటు మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో



# అమ్మకానికి అంగన్వాడి కోడిగుడ్లు




అంగన్‌వాడీ గుడ్లను అమ్ముతున్న దృశ్యం.

చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన వ్యక్తి సాలె పెంటయ్య బహిరంగంగా అంగన్వాడి కోడిగుడ్లను విక్రయిస్తూ పట్టుబడ్డాడు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడి కోడిగుడ్లను బహిరంగంగా ఐదు రూపాయలకే విక్రయిస్తుండగా స్థానికులు గమనించి అధికారులకు అప్పగించారు. పట్టుబడిన అంగన్వాడి కోడిగుడ్లను ఐసిడిఎస్ అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు.

### అంటరానితనం, అసమానతలను రూపుమాపిన

# మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## తెలంగాణ ఉద్యమకారుడు ఊట్కూరి అశోక్ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి, 21):దేశ ప్రజలు నేడు స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపు తున్నారంటే అందుకు ప్రాణవాయువులు ఇచ్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ ఉద్యమ కారుడు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికిఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి నిత్య పూల మాల కార్యక్రమంలో భాగంగా 145 వ వారం ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఊట్కూరి అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నత నంలోనే కుల వివక్షత, అంటరానితనం ఎదు ర్కొన్నారని, వివిధ దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి చిన్న వయసులో మనసుకు తగిలిన గాయాలు ఆయనను జీవితాంతం అంట రాని తనాన్ని, సమాజంలో అసమానతలను రూపుమా పేందుకు పోరాడేలా చేశాయని అన్నారు. న్యాయ, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా భారత రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశ హితం కోసం ఇంతగా పాటుపడిన అంబేద్కర్ కు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధా కరమ న్నారు. రాజ్యాంగం లో అంబేద్కర్ పొం దుపరిచిన ఆర్టికల్ 326 తోనే నేడు అందరికీ ఓటు హక్కు కల్పిస్తే ప్రజలు దానిని తరాజులో పెట్టి నోటుకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల రాతను మార్చే ఓటును ఆయుధంగా మార్చు కోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో రామోజీ (బీజేపీ నాయకులూ), ఎం.నర్సింగ్ రావు(అధ్యక్షులు, గంగపుత్ర సంఘం, ఘట్కేసర్ మండల్), తోక బాలయ్య, మీసాల రాజేష్ కుమార్(అధ్యక్షులు, ఎస్సి సెల్, బిఆర్ఎస్ పార్టీ, పోచారం మున్సిపాలిటీ), కే.సత్యం, సతి రెడ్డి, బొడ్డు నర్సింగ్ రావు, హరి ప్రసాద్, గంగారాం అంజయ్య, బాలానగర్ గణేష్ గౌడ్, కృష్ణం రాజు, ఆనంద్ దుర్గ, సి.నిఖిల్, ఈ.విష్ణు, జె.సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు రవికుమార్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 21): కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ యువజన

### కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరిక

విభాగం మాజీ అధ్యక్షుడు సత్తార్ రవికుమార్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో రాష్ట్ర ప్రచారకమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కేఎల్ఆర్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలోఅందుగుల సత్యనారాయణ, మెరుగు నిరంజన్, మధన్‌పాల్‌రెడ్డి, జగదీష్, జాపాల కృష్ణయ్య, పార్టీలో కార్యకర్తలు ధనుంజయ,వీరేష్, కూమార్ గౌడ్,కె.శ్రీనివాస్,సైదులు,దయ్యాల నర్సింహ,పి.శ్రీకాంత్, మణిరత్నం, రవితేజ,సునిల్, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ఐ ఉపకాలువ భూనిర్వాసిత రైతులకు పరిహారం విడుదల చేయాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేసిన అవురుపల్లి ప్రజాప్రతినిధులు, నాయకులు

మాడ్గుల, మేజర్ న్యూస్ ( జనవరి 21): మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డ్రా-82 ఉపకాలువ నిర్మాణానికి మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో భూములు కోల్పోయిన 71 మంది రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం విడుదల చేయాలని అవురుపల్లి సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్య గౌడ్ లు కోరారు. గత ప్రభుత్వ ఉదాసీనత వల్ల తమ గ్రామానికి చెందిన 71మంది రైతులు కాలువకు భూములు కోల్పోయి నేటికి పరిహారం కొరకు ఎదురుచూస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు భూనిర్వాసిత రైతులందరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఒక కోటి, 80 లక్షల రూపాయల భూనష్ట పరిహారాన్ని త్వరగా విడుదల చేయించాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు సర్పంచ్ అలివేలుహరిమోహన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భూనిర్వాసిత రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందించేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు సర్పంచ్ వివరించారు. అంతకు ముందు గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను శాలువాలతో సత్కరించినట్లు అలివేలుహరిమోహన్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవురుపల్లి మాజీ



సర్పంచ్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్రెడ్డి రఘుకిశోర్ రెడ్డి, అయ్యవురెడ్డి, రంగారావు,బాలమోని కృష్ణయ్య గౌడ్,అలువాల వెంకటయ్య గౌడ్, గౌని వెంకటయ్య గౌడ్, రమేష్, శేఖర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని సర్పంచ్ అలివేలుహరిమోహన్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ లు తెలిపారు.

# జ్ఞానమార్గంలో అభివృద్ధికి సమూల మార్పులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 21 : జ్ఞానమార్గం ద్వారానే సమాజ అభివృద్ధికి సమూల మార్పులు తీసుకురావడం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఎంపీడీవో ప్రాంగణంలో నవచైతన్య కాలనీ జ్ఞాన ప్రచార సభ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేశారు, అంబేద్కర్ యూవజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ పూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోలి నరసింహ లు మాట్లాడుతూ సమాజంలో మహనీయులు ఎందరో జ్ఞానం ద్వారానే సమాజ అభివృద్ధిలో సమూల మార్పులు తీసుకువచ్చారనీ సూచించారు. సామాజిక సంస్కృతిక ఆర్థిక రంగాలలో ఉన్నతంగా రాణించాలి అంటరానితనం వెంటాడిన విద్య అనే ఆయుధంతో అత్యున్నతమైనటువంటి యూనివర్సిటీలలో చదువుకుని ప్రపంచమే గర్వించేలా నేడు భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రూపొందించి ఒక మార్గ నిర్దేశం చేసిన అంబెడ్కర్, పూలే, కాన్షిరాం ఇంకా ఎందరో మహానుభావులు జ్ఞానం అనే ఆయుధంతో సమాజంలో చైతన్యాన్ని రగిలించి నేటికి జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారనీ గుర్తు చేశారు. మహనీయులు చూపినటువంటి దారిలో ప్రయాణించి విద్య, వైద్యం, ఆర్థిక రంగాలల్లో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలంటే జ్ఞానమే ప్రధానమైనది కాబట్టి అందరు జ్ఞాన ప్రచార సభ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జంతుక శంకర్, డాక్టర్ భాస్కర్, వగ్గు వినయ్, దేవేందర్, గిరి, మహేష్, జగదీష్, సురేష్, కుమార్, ఈరమ్మ, ఎల్లమ్మ, మంజుల, మమత, సుజాత

# హక్కుల సమస్యల సాధన కోసం స్వర్ణకారులు పోరాటం సాగించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 21 : హక్కుల సమస్యల సాధన కోసం స్వర్ణకారులు పోరాటం సాగించాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరు రాఘవాచారి అన్నారు. ఆదివారం అమంగల్ పట్టణంలో ఆమనగల్లు స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం, అదేవిధంగా స్వర్ణకార కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగగా కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రాము చారి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మే ళనం లో ఆయన మాట్లాడుతూ స్వర్ణకాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి కృషి చేయాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీలను

### స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరు రాఘవ చారి

ఎన్నుకోవాలని సూచించారు. ఆమనగల్ అధ్యక్షుడు రాము చారి మాట్లాడుతూ స్వర్ణకారులకు కేటాయించిన స్థలంలో త్వరలో నూతన గుడి నిర్మాణం చేపడ తామని తెలిపారు. అదేవిధంగా స్వర్ణకారుల అభివృద్ధికి తమ



వంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామదాసు, లక్ష్మణ చారి, రాష్ట్ర కార్యదర్శి చారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతులూరి చారి, రాష్ట్ర కార్యదర్శి తవుడుజు రమేష్ చారి, ఆమనగల్లు ప్రధాన కార్యదర్శి చింతోజు రవి కిరణ్, కోశాధికారి కాసోజు జగదీశ్వర చారి, ఉపాధ్యక్షుడు వివేకానంద చారి, కర్నేకాటి రామాచారి, బ్రహ్మాచారి, దార్ల కిరణ్ చారి, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా కేర్ హాస్పిటల్ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి...** నిరుపేదలకు అన్ని విధాల ఎల్లవేళ మా కేర్ ఆస్పత్రి అందుబాటులో ఉంటుందని అన్నారు. అనుభాగ్యులైన డాక్టర్లతో వైద్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మా కేర్ ఆస్పత్రి యజమాన్యాన్ని అభినందించారు. టీ పీ సీ సీ ప్రధాన కార్యదర్శి బి ఎం సి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. బాలాపూర్ చౌరస్తాలోని మా కేర్ ఆస్పత్రిలో అన్ని రోగులకు వైద్యం అందించడం కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న ఆస్పత్రి యాజమాన్యాన్నికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, డాక్టర్ సుస్మిత, మా కేర్ ఆస్పత్రి కుటుంబం సభ్యులు ఎం ఎం సీ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్ , మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఎ.భూపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బి ఎం సి ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీల కార్పొరేటర్లు పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, రాంచందర్, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, విజయ్ కుమార్, లక్ష్మణ్, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే సృజనాత్మక నైపుణ్యత వెలువడుతుంది

### సీనియర్ జర్నలిస్ట్ పంది వెంకటేష్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ జనవరి 21: క్రీడలతోనే సృజనాత్మక నైపుణ్యత వెలువడుతుందని సీనియర్ జర్నలిస్ట్ పంది వెంకటేష్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో జంగయ్య స్మారక క్రీడోత్సవాలు ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడలలో గెలువు ఓటమిలు సహజమని క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడం వలన శరీర దారుఢ్యం,మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలలో ఓటని పాలైన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా భవిష్యత్తులో గెలువు కోసం ప్రయత్నించాలన్నారు . అనంతరం క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను స్వయాన అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి రాజు, కంబాలపల్లి రమేష్, గుండం శ్రీనివాస్, క్రాంతి, జాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పతంగులు ఎగురవేస్తున్నారా... మీ పిల్లలు జాగ్రత్త

### కాళీ ప్రదేశాల్లో.. పతంగులు ఎగిరేయ్యాలి : యాచారం ఏఈ సందీప్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 21): ఎవరైనా పతంగులు ఎగిరేయాలంటే.. కాళీ ప్రదేశంలో పతంగులు ఎగిరేయాలని చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని యాచారం ఏఈ సందీప్ కుమార్ ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరు పతంగులు ఎగరవేస్తే అవి ఎగురుకుంటూ అనువార్య కారణాలవల్ల విద్యుత్ తీగలపై పతంగి పడుతున్నది. పతంగులకు చైనా మాంజ ఉండడం వలన మీరు గట్టిగా లాగడం విద్యుత్ ఒదానికి ఒకటి తగిలి మరియు మూడు వైర్లు దగ్గరికి రావడం వలన పెద్ద శబ్దాలతో విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ట్రాన్స్ పరం ట్రిప్పు అవుతుందన్నారు. దీనివలన విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. కాబట్టి కాళీ ప్రదేశాలలో మాత్రమే పతంగులు ఎగరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఏదైనా పతంగి విద్యుత్ తీగల మీద పడినప్పుడు గట్టిగా లాగకుండా వదిలి వేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసి ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డిని కలసిన

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. శంకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,21):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుసింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ని నగరం లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎం.పి. టి.సి, తోటపల్లి శంకర్ కలిశారు.ఆదివారం రోజున సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ పార్టీ నాయకులతో కలిసికాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని, నగరంలో బోయినిపల్లిలోని వారి నివాసంలో మర్యాద పూర్వదపూర్వకంగా కలిసిన సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... సీపీఐ పార్టీ మద్దతు తీసుకొని, తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీల స్పష్టమైన హామీలను ఇచ్చి నమ్మ బలికి తెలంగాణాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కావున తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చినఆరు గ్యారెంటీల హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలని, అధికార కాంగ్రెస్ పార్టీకి మా సీపీఐ పార్టీ ఏళ్ల వేళల మద్దతుగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ స్పష్టం చేశారు,ఈ కార్యక్రమములో సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, మండల సహాయ కార్యదర్శి ఎం. రాజేశ్వరి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వి. స్వరూప, కార్యదర్శి శ్యామల లత,ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు పెద్దమెతరీ లక్ష్మణ్,ఏ.ఐ.టీ.యూసీ నాయకులు ఎల్లయ్య, సీపీఐ నాయకులు నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్శిటీ అధ్యాపకుడు డాక్టర్ మహీపతి

## శ్రీనివాస్ రావుకు ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 21):నైపుణ్యవంతులైన అధ్యాపకులు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ విద్యాసంస్థల చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గత రెండు దశాబ్దాలకు పైగా ఇంగ్లీష్ మాధ్యమంపై, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ తరగతులు ఇలా విద్యారంగంలో విశిష్ట సేవలను అందించిన అనురాగ్ యూనివర్శిటీ ఆంగ్ల భాష అధ్యాపకులు, ప్రము ఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మహీపతి శ్రీనివాస్ రావుకు అంబిషన్స్ కెరీర్ కౌన్సిల్ సంస్థ ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డును హైదరాబాదులోని రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్ లో శనివారం జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ విద్యాసంస్థల చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆ సంస్థ ప్రతినిధులతో కలసి మహీపతి శ్రీనివాస్ రావుకు అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించడానికి విద్యా సంస్థలలో పూర్తి స్థాయి మౌలిక వసతులు, నైపుణ్య వంతులైన అధ్యాపకులు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అంది వారు ఉన్నత రంగాలలో రాణించగలరని అన్నారు. మాతృభాష తెలుగుతో పాటు ప్రపంచ స్థాయిలో రాణించడానికి ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించడం ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఉత్తమ విశిష్ట అధ్యాపకులుగా అవార్డు పొందిన అధ్యాపకులకు అభినం దనలు తెలిపారు. అనంతరం ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డు గ్రహిత డాక్టర్ మహీపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రాధాన్యత ఎంతో పెరిగిందని, విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలని సూచించారు. ఈ మేరకు డాక్టర్ మహీపతి శ్రీనివాస్ రావుకు అనురాగ్ యూనివర్సిటీ సిఈఓ ఎస్. నీలిమ, వివిధ విభాగాల డీన్ లు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబిషన్స్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు తప్పని సరిగా చేయించాలి : ముదిగంటి శ్రీధర్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 21) : కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదులు తప్పనిసరిగా చేయించాలని అఖిలభారత కార్యవర్గ సభ్యులు ముదిగంటి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నా రు. మేడ్చెల్ జిల్లా కిసాన్ సంఘ్ సమావేశం జిల్లా అధ్యక్షులు కే. రాజేందర్ రెడ్డి అధ్యక్షతన తుర్కపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగింది. గత సంవత్సర కాలంగా జిల్లాలో భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష, వచ్చేనెల ఫిబ్రవరి 1 నుండి 20వ తారీకు వరకు నిర్వహించే సభ్యత్వం నమోదు కార్యక్రమంపై చర్చించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత కార్యవర్గ సభ్యులు ముదిగంటి శ్రీధర్ రెడ్డి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. సురేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి. సుదర్శన్ రెడ్డి, పెసర నర్సారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సహకారంతో ఆర్చ్‌ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం కౌన్సిలర్ పూజ భరత్ సింగ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 21) :

కాలనీవాసుల సహకారంతో ఆర్చ్‌ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కౌన్సిలర్ పూజ భరత్ సింగ్ పేర్కొన్నారు. షామీర్పేట్ మండలం, తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర టౌన్షిప్ కాలనీ అసోసియేషన్ సభ్యులు తమ సొంత నిధులతో ఆర్చ్ ని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కౌన్సిలర్ పూజ భరత్ సింగ్ ఆర్చ్‌ని ప్రారంభించారు. పూజ భరత్ సింగ్ మాట్లాడుతూ... కాలనీవాసులు ఐక్యంగా ఉండి తమ సమస్యలు తామే పరిష్కరించుకోవటం అభినందనీయమని తెలిపారు. కాలనీలో ఉన్న వివిధ సమస్యలపై స్థానిక కౌన్సిలర్‌కి కాలనీ వాసులు విన్నవించుకోవడం జరిగినది. కౌన్సిలర్ అన్ని విషయాలను పట్ల సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర టౌన్షిప్ ప్రెసిడెంట్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, కోశాధికారి లక్ష్మణ్ గౌడ్, కాలనీ సభ్యులు పవన్ సుతా ప్రకాష్, వాసుదేవ నాయరు పాల్గొన్నారు.

# డబుల్ వద్ద మంచినీటి సమస్యకు పరిష్కారం

స్వచ్ఛందంగా బోరు వేపించిన మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్తా



కీసర,మేజర్ న్యూస్: కీసర డబుల్ బెడ్ రూమ్ వద్ద నెలకొన్న మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత బీఆర్ఎస్ సర్కార్ పేద ప్రజల కోసం డబుల్ ఇండ్లు నిర్మించి ఇచ్చిన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైంది. కీసర గ్రామ పంచాయతీ అక్కడ అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న సరైన నిధులు కేటాయించలేకపోవడంతో అక్కడి సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయి. వాటన్నింటిని గమనించిన స్థానిక కీసర మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్తా డబుల్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అక్కడి వారి సమస్యలను కొంతవరకైనా పరిష్కరించాలానే సహుదేశ్యంతో రమేష్ గుప్తా బోరు వేపించి మోటార్ బిగింపజేశారు. మానవ సేవయే మాధవ సేవ అనే సామెతను నిదర్శనంగా నిలిచారని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్, అనాబోయిన జంగయ్య, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాగుల రమేష్, మొరుగు లక్ష్మి నారాయణ,సాదిక్ భాయ్,ఎర్ర సాయిలు,వెంకటేష్ గౌడ్,పుట్ట శ్రీనివాస్ గౌడ్, మొరుగు రవీందర్,శీలం శ్రీనివాస్,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో స్వచ్ఛ తీర్థ అభియాన్

★ బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్







పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 21)ః

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో ఆదివారం స్వచ్ఛ తీర్థ అభియాన్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ పాల్గొని హనుమాన్ దేవాలయం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అయోధ్యలో విగ్రహ ప్రతిష్టాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. హిందూ బంధువులందరికీ నేడు దేశంలో రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందన్నారు. అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టతో ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జాజుల అనిల్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ రాజు, నాయకులు రాఘవేందర్ రెడ్డి, ప్రకాష్ ,శేఖర్, ప్రసాద్ గౌడ్, మాణిక్యం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం

**- మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి - నేదునూరు క్రీకెట్ టోర్నమెంట్ ముగింపులో బహుమతులు అందజేసిన లక్ష్మారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21): గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ గల యువకులకు క్రీడలలో ప్రోహత్సహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు స్పాన్సర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్ ప్రకటించిన మొదటి బహుమతి 9 వేల 999చ రెండవ బహుమతి 5 వేల555ల నగదు బహుమతులను సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి, సభ్యులు సరికొండ మల్లేష్, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో శారీక, మానసి ఉల్లాసం కలుగుతాయని అన్నారు. విన్నర్ రైగడ్ టైగర్స్,రన్నర్ రైజింగ్ స్టార్స్ కార్యక్రమంలో అందుగుల సత్యనారాయణ, సరికొడ జగన్ , ఎండి.మోహిన్, గడిగె రాములు గౌడ్,మర్ల రాములు యాదవ్, దేవరకొండ రాములు,నీరటి నాగరాజు,వరికుప్పల బాబు, రాజేష్, శ్రీకాంత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే సబితారెడ్డి చేతుల మీదుగా పంచాయతీ భవనం ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 21): కందుకూరు మండలం అన్నోజిగూడలో నూతన గ్రామ పంచాయతీ భవనం నేడు ఉదయం 10:30 గంటలకు స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటీసీ కోరారు.

# ఘనంగా జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 21): ఇబ్రహీంపట్నం సమీపంలోని జహంగీర్ పీర్ దర్గా ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సతీమణి ముకుందమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...జహంగీర్ పీర్ దర్గా దయతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ జహంగీర్ పీర్ దర్గాను వేడుకున్నట్లు తెలిపారు. జహంగీర్ పీర్ దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ జానీపాషా, మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**లయన్స్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి**




కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21): అన్నం పరబ్రహ్మ స్వరూపమని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు,లయన్స్ కల్బ్ ఆమనగల్లుసంయుక్త ఆద్వర్యంలో మీల్స్ ఆన్‌వీల్స్ వాహనం ద్వారా నిర్వహించిన అన్నప్రసాద వితనరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆకలితో ఉన్న వ్యక్తికి ఆహారం అందించడంలో క న్న గొప్ప సేవ ఏదిలేదని అన్నారు. అన్నార్తుల కడుపు నింపడం మించిన పుణ్య కార్యం ఏది లేనది, అన్నదానం బృహత్తర కార్యక్రమం పుణ్యమని అన్నారు. కందుకూరులో నిర్వహించే రెండవ కార్యక్రమమని తెలిపారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవాకార్యక్రమాను సద్వినియోగం చేయాలని కోరారు. జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ...ఆకలి నిర్మూలన ఒక కార్యక్రమం అని అందుకోసం మీల్స్ ఆన్‌మీల్స్ వాహనం సమకూర్చుకుని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రముఖ వైద్యుడు దామోదర్‌రెడ్డి తండ్రి వీరెడ్డి బుచ్చిరెడ్డి జ్ఞాపకార్ధకంగా అన్నదానం చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో కల్బ్ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి,కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్త, సురసాని సుధాకర్‌రెడ్డి, ఆమనగల్లు కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, జూలూరి రమేష్, బిచ్చానాయక్, వెంకటేష్,రాజు, జె.లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ఃచేవెళ్ల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో చేవెళ్ల తెలంగాన ఆదర్శ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు సి. సాయి గాయంత్రి, ఎం. మధు వర్ధన్‌లు ఇంగ్లీష్ మీడియం విభాగంలో చేవెళ్ల మండలంలో మొదటి ర్యాంకులు సాధించారు. ఎస్.వర్షిత మండల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు మరింత కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు మంచిపేరు తీసుకొచ్చారని, మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్ అన్నారు.

# జల్ పల్లిలో ప్రజా సమస్యలు తీరేలా కృషి చేయాలి

**కెఎల్ఆర్‌కు జల్ పల్లి కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి21):జల్ పల్లి మున్సిపాలిటీ లో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ని కోరారు జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు.రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ భారీ ఆదివారం కేఎల్ఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న సమస్యల గురించి వివరించారు.మున్సిపాలిటీలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కేఎల్ఆర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ స్పందిస్తూ జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేసి మున్సిపాలిటీలో ఉన్న ప్రజా సమస్యలు తీరే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కరాటేలో సార్లరావులపల్లి అమ్మాయి సత్తా

- **ఖేల్ ఇండియా క్రీడల్లో బ్రెంజ్ మెడల్ సాధించిన జర్పుల భువనశ్రీ**
- **సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, గ్రామస్తులు**




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 21): ప్రతిభ ఉంటే ఏరంగంలోనైనా రాణించవచ్చు చదువుతో పాటు కరాటేలోనే రాణిస్తుంది చిన్నారి జర్పుల భువనశ్రీ. కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామ సర్పంచ్ జర్పుల రజితప్రవీణ్ నాయక్ కూమార్తె భువన శ్రీ తమిళనాడు,కోయంబత్తూర్‌లో సౌత్ జోన్ ఖేల్ ఇండియా ఉమెన్స్ (వుషు) జూనియర్ కరాటే లీగ్ 2024 క్రీడల్లో 3 స్థానంలో నిలిచి బ్రె ంజ్ మెడల్ సాధించింది. ఈసందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ... చిన్నారులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్‌లో మంచి క్రీడాకారులుగా తయారు అవుతారని అన్నారు. చిన్నారి జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించినందున కోచ్ సతీష్ కుమార్, గ్రామస్తులు అభినందించారు.

# ఉప్పరి సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు సబితా రెడ్డి ప్రారంభించారు**



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 21); పాష్ కాలనీలో ఉప్పరి సంఘం 2024 క్యాలెండర్ ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఉప్పరి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పాశ్ కాలనీ లో 2024 సంవత్సర ఆంగ్ల క్యాలెండర్ ను మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, ఉప్పరి సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు, సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బొక్క నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి21):రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులుగా నాలుగోసారి నియమితులైన బొక్క నరసింహారెడ్డినీ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంత్ కుమార్, బీజేవైఎం రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ నేత, బీజేవైఎం యువ నాయకులు రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో

# అయోధ్య ప్రాణప్రతిష్ట ఉత్సవాలు

## నేడు వివిధ ప్రముఖులు రాక

యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 21)ః యాలాల మండల పరిధిలోని పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి క్షేత్రంలో అయోధ్యలోని రామజన్మభూమిలో ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొని అక్కడ జరిగే ప్రత్యేక లైవ్ మన దేవాలయంలో అయోధ్య కార్యక్రమాలు ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రచారం చూపబడును. తాండూరు నియోజకవర్గం నుండి వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అయోధ్య శ్రీ సీతారామచంద్ర స్వామిని స్వయంగా వీక్షించవచ్చుఅయోధ్యలో శ్రీరామ్ అయోధ్యలో మరో కీలక ఘట్టం రామ్ లల్లా విగ్రహాన్ని ఆలయ అర్చకులు ప్రాణ ప్రతిష్ట జరుపుచున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నేడు ఆలయం ప్రధాన అర్చకులు వాదిరాజు జోషి ఆధ్వర్యంలో శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే,,సహస్రనామ తంతుల్యం రామ నామ వరాననే అనే మంత్రాన్ని పఠిస్తే మంచిది అని పండితులు చెపుతున్నారు, ఉదయం7:25 నిలకు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకం ఉదయం 11 :11నిలకు పల్లకి సేవ భజన తారక మంత్ర జపంమధ్యాహ్నం 12:30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు దీపోత్సవం రాత్రి 7 గంటల నుండి భజన కార్యక్రమం వివిధ గ్రామాల నుండి భజన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ



శ్రీరామచంద్రుని కృపకు భక్తులు పాత్రులు కాగలరుఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు, దేవాలయం చేర్మెన్ జె హన్మంత్ రావు,దేవాదాయ శాఖ మేనేజర్ బాల్ రాజ్ తదితరులు ఆధిక్య సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం తాండూరు పట్టణంలోని శ్రీ వినాయక మందిరం నుండి ఉపాధ్యాయల బృందం భజన సంకీర్తనలతో జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం వరకు పాదయాత్రగా వచ్చి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్ర సేవకులు జుంటుపల్లి నారాయణ రెడ్డి, నారాయణరెడ్డి ఉపాధ్యాయలు ఆకుల బస్వరాజ్, శ్రీనివాస్ యాలాల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# రేపు మెగా జాబ్ మేళా

**★ దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.శ్రీకాంత్ రెడ్డి**



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 21)ః నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిం చేందుకు పరిగి పట్టణంలో రేపు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మంచి అవకాశాన్ని పరిగి నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిగి పట్టణం జిల్లా పరిషత్ నెంబర్ -1 హై స్కూల్లో ఈ నెల 23వ తేదీన మెగా జాబ్ వేల నిర్వహించారు. ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ, ఐటిఐ, ఎంబీఏ, ఎంసీఏ, డిఏబి టెక్ విద్యార్థులు గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు.



తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్: మల్లు రవి కి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ...
మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ ( జనవరి 21):

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు

- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ
- 29న ఎస్ఎంసీ కమిటీలకు సన్నాహాలు
- నేడు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- చెతులేత్తే పద్ధతి, వాయిస్ ఓట్ ద్వారా ఎన్నికలు
- మేడ్చల్ మండలంలోని 48 పాఠశాలల్లో ఎన్నికలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 21) : ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల కోలాహలం నెలకొననుంది. పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి, ఇతరత్రా కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకునే ఎస్ఎంసీ (స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ) ఎన్నికలకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాఠశాల స్థాయిలో ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లను 1వ తరగతి నుంచి 8వ తగరతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను సభ్యులుగా చేతులెత్తి ఎన్నుకునే విధానం చేపట్టనున్నారు. చివరిసారిగా 2019 నవంబర్ ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నికలను గత ప్రభుత్వం నిర్వహించింది. ఈ క్రమంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం మరోసారి ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతోంది. మేడ్చల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మొత్తం కలిపి 48 ఉండగా ఈ పాఠశాలల్లో ఎన్నికల కోసం విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు కులం, మతం తేడా లేకుండా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు. ప్రైమరీ స్కూళ్లలో మొత్తం 15, యుపీఎస్ స్కూళ్లలో 21 మంది సభ్యులుగా ఉంటారు. ఎన్నికైన సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు. అవసరమైతే ఓటింగ్ కూడ నిర్వహిస్తారు. ఈ కమిటీలు రెండేళ్ల పాటు కొనసాగనున్నాయి.

**ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ.. :**

మండల వ్యాప్తంగా ఈ నెల 29న స్కూల్ కమిటి ఎన్నికలను నిర్వహించను న్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. మొదట పాఠశాల పరిధిలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆయా పాఠశాలల్లో నోటీసు జారీ చేశారు. నోటీసు జారీ చేసిన రోజే మధ్యాహ్నం విద్యార్థుల తల్లిదండ్రుల పేర్లను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. 29వ తేదీన ఎన్నికలను ఉదయం 7 గంటల






నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేతులు ఎత్తే విధానంలో ఎన్నుకోవాల్సి ఉంటుంది. అనంతరం 2 గంటల నుండి 4 గంటల వరకు కొత్తగా ఏర్పడిన కమిటితో సమావేశం నిర్వహించి, పాఠశాలలోని విషయాలు చర్చిస్తారు.

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు**

**: వసంత కుమారి, మండల విద్యాశాఖ అధికారిణి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణ చర్యలు చేపడుతున్నాం. హెచ్ఎంలు జీఓను క్షుణంగా చదివి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలి. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలి.

# మున్సిపల్ కౌన్సిలర్‌ను పరామర్శించిన మైనారిటీ నాయకులు



కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్‌తో మాట్లాడుతున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 21): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కార్గీల్ కాలనీ (7వ వార్డు) మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్‌ను స్థానిక మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, అన్వర్ హుసేన్, సయ్యద్ ఇసాక్‌పాష, ఎండీ.వాజీద్, ఎండీ.సిరాజుద్దీన్ తదితరులు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ అనారోగ్యంతో బాధపడుతుంటంతో ఆదివారం ఆయన ఇంటికి వెల్లి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.

# అయోధ్య ప్రాణప్రతిష్ఠ సందర్భంగా తపస్ ఉపాధ్యాయ బృందం పాదయాత్ర



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 21)ః యాలాల మండలం:పరిధిలో ఆదివారం జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం వరకు తాండూరు నియోజకవర్గ తాపస్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని రామ్ లలా ప్రాణ ప్రతిష్టనీ పురస్కరించుకొని తాండూరు. వినాయక దేవాలయం నుండి జుంటుపల్లి రామస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు రామభక్త సేవకులకు ఫలహారాలు మంచి నీళ్లు చెన్నారం అనిల్ కుమార్ సాయిపూర్ వేణుగోపాల్ పంపిణీ చేశారు. లక్ష్మీనారాయణపూర్ చెన్నారం అక్కంపల్లి మీదుగా రామస్వామి దేవాలయానికి వెళ్లి భజన సంకీర్తలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు రాములు, ఆనందం సంగమేశ్వర్, శ్రీనివాస్, కృష్ణ కుమార్, శంకర్, మంజుభాషిని సంగీత, ఆయా గ్రామాల పెద్దలు చెన్నారం అనిల్ కుమార్ లక్ష్మీనారాయణ లక్ష్మణాచారి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి చేతుల మీదగా కొడంగల్ వారి నివాసంలో సూర్యదినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్రిక రంగంలో దిటుగా నిలుస్తూ నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక సూర్య పేపర్ అన్నారు సమాజంలో వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశముఖ్ నందరం ప్రశాంత్ దేశ్యా నాయక్ నర్సింలు 6టివి రిపోర్టర్ రాజప్ప సూర్య రిపోర్టర్ శ్యామ్ సుందర్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీస్సుల వల్లే ఇంతటి అఖండ విజయాన్ని సాధించాను

## ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ అధినేత కెసీఆర్ మార్గదర్శకత్వం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయ సహకారాలు, కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీస్సుల వల్లే ఇంతటి అఖండ విజయాన్ని సాధించానని, ఇది నా ఒక్కడి విజయం మాత్రమే కాదని, కుత్బుల్లాపూర్ ప్రజల విజయమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ భవన్ లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంటరీ ముఖ్య నాయకుల సమావేశం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందిస్తూ కుత్బుల్లాపూర్ ప్రజల మన్ననలను పొందారు రన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభివృద్ధిని విశ్వసిస్తూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చిరస్థాయిలో మిగిలిపోయే విధంగా కుత్బుల్లాపూర్ ప్రజలు అందించిన విజయంతో హ్యాట్రిక్ గెలుపును అందుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానందను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు.

# ఎన్వైకేఎస్ నగర అడ్వైజరీ బోర్డు సభ్యులుగా భరత్ గౌడ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్..కేంద్ర స్పోర్ట్స్ మరియు యూత్ అఫ్ఫైర్స్ మంత్రిత్వ శాఖ విభాగంలో నెహ్రూ యువజన కేంద్ర సంఘటన్ (గ్రాఓఖి)హైదరాబాద్ జిల్లా అడ్వజరీ బోర్డు సభ్యులుగా రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన భరత్ గౌడ్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు ఎన్‌వైకేఎస్ హైదరాబాద్ జిల్లా అధికారిని ఖుష్బు చేతుల మీదుగా తన కార్యాలయంలో శనివారం భరత్ గౌడ్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ ఊహ తెలిసిన నాటి నుండి ఆర్ఎస్ఎస్‌లో స్వయం సేవకునిగా నేను చేసిన సేవలను గుర్తుంచి బీజేపి పార్టీ గతంలో యువ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి పదవితో సత్కరించడంతో పాటు నేడు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో కార్యక్రమాలు జరిగే ఎన్‌వైకేఎస్ లాంటి బోర్డులో స్థానం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తు ఎల్లవేళల అండగా ఉంటు నేకు సహాకరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ మరియు నియోజకవర్గంలోని బీజేపి నాయకులకు భరత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రాంపస్రాద్ దూబే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి సభ్యుల ఎన్నిక

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శ్రీరాంప్రసాద్ దూబె కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కే.అనిల్ కుమార్ ముదిరాజ్,అధ్యక్షులుగా చిట్టా రెడ్డి ప్రసాద్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వెంకటస్వామి,ఉపాధ్యక్షులుగా రాయల ప్రవీణ్ కుమార్, మల్లికార్జున చారి,పిల్లి యాదగిరి,బ్రహ్మానందం,చీఫ్ అడ్వైజర్ గా శైలేష్ తివారి,రూపేష్ దూబే,పోచయ్య,లీగల్ అడ్వైజర్ గా రాజ్ కిరణ్ దుబే, జగదీష్,జై సెక్రటరీగా పి.కృాఎష్ణ,ఆడిటర్ గా అప్సర్,హనుమాన్ గౌడ్ ఎన్నికయ్యారు. కాలనీ పెద్దలుగా అంజయ్య ముదిరాజ్,చెన్నకేశవులు సాగర్,పిల్లి ఏకాంతం,పి.బాబు,డేవిడ్,మధు గౌడ్,లోకానందం,గట్టు రాజులు ఎన్నకయ్యారు.



# చిత్తారమ్మ తల్లి దీవెనలతో ప్రజలు ఆయురారోగ్యంగా ఉండాలి : హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో జరుగుతున్న చిత్తరమ్మ దేవి జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే బంగారు తల్లి చిత్తారమ్మ తల్లి అని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ చేతనతో మెలగాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నందుకు శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని అభినందించారు. కుత్బుల్లాపూర్ గ్రామ ప్రజలు, చుట్టుపక్కల కాలనీ, బస్తీల పేద ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ చంద్రశేఖర్ సోమ, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ రాఘవేంద్ర సోమ, స్థానిక నాయకులు యామగోని శ్రీకాంత్ గౌడ్, శాతూరు మహేష్, బాలకృాఎష్ణ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

## నర్సారెడ్డి భూపతిరెడ్డి





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్ లను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఇన్సూరెన్స్ విభాగం చైర్మన్ పవన్ మల్లాది, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, కొంపల్లి మునిసిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ బత్తుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# దిల్సుక్ నగర్ బస్టాండ్ వద్ద లస్సి స్టోర్ ప్రారంభం.



హైదరాబాద్ మేజర్ న్యూస్: డిల్సుఖ్ నగర్ పిల్లర్ నెంబర్ 1525 బస్టాండ్ వద్ద చిన్ని సురేష్ గుప్తా శివ గ్రూప్ లస్సి స్టోర్ ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్, గుప్తా ,చైతన్యపురి కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా, కొత్తపెట్ కార్పొరేటర్ పవన్ కుమార్, గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమేశ్వర్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ నరసింహ గుప్తా, గడ్డి అన్నారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చింతల బాలరాజు గుప్త, , బిజెపి నాయకులు రాజేష్ గుప్తా, హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాదిశెట్టి నరేష్ గుప్తా అడ్వకేట్ రవీంద్రఠాకూర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



కొమురవెల్లి మల్లన్న స్వామి తట్టి వారాల ఉత్సవాలలో భాగంగా కొమురవెల్లి మల్లన్న,కొండ పోచమ్మ,ఎల్లమ్మ అమ్మ వార్లకు ఆదివారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్,ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మారెడ్డి గారు,ఆలయ కమిటీ సభ్యులు,యాదవ సంఘం నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# ఘట్‌కేసర్ మున్నూరు కాపు సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 21) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో ఘట్‌కేసర్ మండల మున్నూరు కాపు సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ను సంఘం మండల అధ్యక్షుడు కటకం లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, తీన్మార్ మల్లన్న, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ అధినేత కొమరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ కాపుల ఐక్యతతో కాపు సమాజిక వర్గం అభ్యునతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మామిళ్ళ శ్రీనివాస్, కొర్రెముల మాజీ సర్పంచ్ భైనగారి నాగరాజు, సత్తయ్య, మండల కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు అరుంధతి, ప్రధాన కార్యదర్శి బుర్ర రవికాంత్, క్యావర్గం సభ్యులు మాచర్ల వినోద్, అల్వాల వెంకటేష్, మాడిశెట్టి వెంకటేష్, గోగుల శ్రీనివాస్, రాజా ప్రకాష్, వేణు, శేషు, బండి సత్యనారాయణ, కుటారి సంతోష్, ఆరాల రాము, పగిలిమర్రి రాజు, గోవర్ధనగిరి, రామ్ కుమార్, సంఘం మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలి - చామకూర మల్లారెడ్డి



పోస్టర్లు విడుదల చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 21) : రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచించారు. నగరంలో బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం పోచారం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో జరిగిన సన్నాహక సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ వెంటే ఉన్నారని, ఇప్పటి నుండే నాయకులు ఉత్సహంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ బాలేష్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు వందల ఏళ్ల కల సాకారం

**దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి**



దోమ, మేజర్ న్యూసి (జనవరి 21)ః

అయోధ్యలోరామ మందిర పునర్నిర్మాణం ఐదు వందల ఏళ్ల కల సాకారంతో పాటూ బల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట ప్రతీ హిందూ బిడ్డకు గర్వ కారణం అని దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు. కె రాజిరెడ్డి పేర్కొన్నారు. దివ్యమైన భవ్యరామ మందిరంలో జరిగే రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట ఉత్సవంను పురస్కరించుకొని దోమ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా తాను తెప్పించిన కషాయపు తోరణాలు జెండాలు రామ భక్తులతో కలిసి యేర్పాటు చేయించారు. గ్రామంలో ప్రతీ ఇళ్లు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం సోమ వారం జరిగే దివ్యమైన బల రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాలు పంచుకొని టీవిల ద్వార వీక్షించి ఆలయాల ఏరియాలో ఏర్పాటు చేసే స్క్రీన్‌ల ద్వార వీక్షించి ప్రసాదాలు స్వీకరించాలని సర్పంచ్ కె. రాజిరెడ్డి కోరారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు లైన్‌లో నిలబడలే...

- 15 రోజుల నుండి గ్యాస్ కోసం పడిగాపులుకాస్తున్నాం..
- గ్యాస్ కోసం వందలాదిగా ఎదురు చూస్తున్న ప్రజలు



గ్యాస్ కోసం లైన్‌లో ఉన్న గ్రామస్తులు.

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః గ్యాస్ కోసం వారం రోజులుగా తిరుగుతున్న గ్యాస్ దొరకడం లేదని గ్యాస్ వినియోగదారులు మండిపడుతున్నారు. ఎచ్‌పి గ్యాస్ అయిన అంబికా ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న వారు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు అంటున్నారు. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు లైన్‌లో నిలబడి గ్యాస్ కొనలేదని, కాంగ్రెస్ వచ్చిన నెల రోజుల్లో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయ ని తెలిపారు. ప్రజలు ఇంకా గ్యాస్ గురించి మర్చిపోయి అటవీ నుంచి కట్టెలు తెచుకుంటామని విమర్శించారు. వికారాబాద్ కు అసలు ఎమ్మెల్యే ఉన్నాడా ఉంటే ఇన్ని రోజులుగా సమస్య ఉంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెండు మూడు రోజుల్లో గ్యాస్ సమస్య పరిష్కరిస్తామని తెలిపిన అధికారులు దీనిపై మళ్ళీ ఎందుకు స్పందించడం లేదని అన్నారు. చెప్పులు లైన్ లో పెట్టె రోజులు కాంగ్రెస్ లో మాత్రమే సాధ్యమని ప్రజలు మండిపడుతున్నారు. ఈ విషయమై ఎచ్ పి అంబికా దేవి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సంగమేష్ ను వివరణ కోరగా.. ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడిన మాట వాస్తవమే అని, వారం రోజుల్లో గ్యాస్ సమస్య పరిష్కరిస్తామని, గ్యాస్‌ను నిలువల చోటా కొంచం ఇబ్బందులు తలెత్తాయని తెలిపారు.

## శ్రీ బాలాజీ స్వీట్ హౌస్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః వికారాబాద్ మున్సిపల్‌లోని కొత్తగడిలో శ్రీ బాలాజీ స్వీట్ హౌస్‌ను వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,నాయకులు అనంత్ రెడ్డి, ఉస్మాన్, జావీద్, అజ్గర్, శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి శ్రీరాముని అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21)ః కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేడు ఇంటిని శుభ్రపరచుకుని ఇంటి సభ్యులందరూ తలపై అక్షింతలు చల్లుకుని శ్రీరాముని యొక్క ఆశీస్సులు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు సర్పంచ్ చంద్రయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, శ్రీనివాస్, అంజిలయ్య, బాల్ రాజ్, వెంకటేష్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్లలో స్వచ్ తీర్ధ్ అభియాన్ కార్యక్రమం

దేవాలయానీ శుభ్రం చేస్తున్న హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21)ః అయోధ్య భవ్య రామమందిర్ పునః ప్రతిష్ఠపాన కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛ్ తీర్ధ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని మైలమ్మ చెరువు హనుమాన్ దేవాలయం, శివాలయాన్ని శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీనివాస్, వార్డు సభ్యులు కాటన్ పల్లి మహిపాల్, నాయకులు ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, సీనియర్ నాయకులు కర్ణయ్య, తిరుమలాపూర్ వెంకటయ్య, పర్సాపురం వెంకట్రాములు, పల్లె వెంకట్రాములు, మాలే చెన్నయ్య, పగిద్యాల రాములు,డి. ఆంజనేయులు,నీరటి ఆంజనేయులు, గుడిసె అంజియ్య, తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**★ కుల్కచర్ల తాసిల్దార్ మురళీధర్**

ఓటర్ నమోదు పత్రాలను స్వీకరిస్తున్న తాసిల్దార్ మురళీధర్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (జనవరి 21)ః రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ మురళీధర్‌అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓటర్ నమోదు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నమోదు చేస్తున్నామనిఓటర్ కార్డులో మార్పులు చేర్పులను చేసుకునేందుకు అవకాశం కల్పించింది ఓటర్‌గా నమోదు అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సూపర్డెంట్ సీనప్ప,ఆర్ఐ ఖాజా, పంచాయతీ కార్యదర్శి రవి,అంగన్వాడి టీచర్ పద్మమ్మ, బిఎల్ వెంకటయ్య, స్వరూప,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన

అవగహన కల్పిస్తున్న రైల్వే పోలీస్‌లు



తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 21)ః తాండూర్ రైల్వే స్టేషన్ పరిధిలో జి.అర్.పి వికారాబాద్ యస్. ఐ.కె. శంకరయ్య మరియు సిబ్బంది కలిసి ప్రజలు రైలు పట్టాలు దాటకుండా, రైలు వచ్చేటప్పుడు గేట్‌లో నుండి వాహనాలు దాటకుండా మరియు రైల్వే ప్రాపర్టీని ధ్వంసం చేయకుండా అవగాహన కల్పించారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ప్రత్యేక ఓటరు నమోదును పరిశీలించిన తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



టేకుల్‌కోడ్‌లో ఓటరు నమోదు పత్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 21): 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొడంగల్ మున్సిపాలిటీతో పాటు వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొడంగల్ మండలంలోని చిట్లపల్లిలో 247, 248, అన్నారంలో 249, 250, నాగారంలో 251, రుద్రారంలో 229, 230, 231, 232, 233, టేకుల్‌కోడ్‌లో 252, 253, అంగడిరైచూర్‌లో 254, 255, 256, 257, 258, కొడంగల్ మున్సిపల్‌లో 237, 238, 239, 240, 243, 244 పోలింగ్ కేంద్రాలను రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటరు జాబితాలో చేరేందుకు సమర్పిస్తున్న పత్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఓటు ప్రాధాన్యతపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్‌లు, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రం అంధకారంలో ఉండాలా : కప్పాటి పాండు రంగారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 21): మాజీ మంత్రి కెటిఆర్ చేసిన కామెంట్‌తో రాష్ట్రం అంధకారంలో ఉండాలనుకుంటాన్నారానాని మాజీ రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...పదేళ్ల రాష్ట్రాన్ని పాలించి విద్యుత్ రంగాన్ని వేల కోట్లు అప్పుల్లో ముంచారని విమర్శించారు.జనవరి కరెంటు బిల్లులు ఎవరు కట్టవద్దు అంటున్న మాజీ మంత్రి బిఆర్‌ఎస్ వర్కంగ్ ప్రజిడెంట్ కెటిఆర్ అనడం తన ద్వేష స్వభావం, అవివేకాన్ని తెలియజేస్తుంది అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.ఆరు గ్యారంటీ పథకాలు ఆమిలలో భాగంగా రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుంది అని హామీ పట్ల తెలంగాణ ప్రజలకు ఎలాంటి సందేహం అవసరం లేదు అని అన్నారు. కేటిఆర్ గత పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పరిపాలనలో వేల కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలును చేసి విద్యుత్ సంస్థలను అప్పుల్లోకి నెట్టి వందల కోట్లు దిగమింగి ఈ రోజు ప్రజలను అవివేకులగా భావించి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్న బిఆర్‌ఎస్ నాయకులకు కర్రు కాల్చి వాతపెట్టడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.బిఆర్‌ఎస్ ప్రభుత్వం అదికారం లో వున్నప్పుడు ఉచిత ఎరువులు,నిరుద్యోగ భృతి, దళితబందు,బిసి బందు,ఇంటికో ఉద్యోగం,దళితులకు మూడు ఎకురాల భుమి లాంటి అనేక హామీలు ఇచ్చి నెర్చవేర్చక పోగ అధికారంలోకి వచ్చి రెండుమాసాలు కూడా కాని రెండు హామీలు నెరవేర్చి మిగతా హామీలు నెరవేర్చే దిశగా ప్రణాళికను సిద్ధం చేస్తువుంటే ప్రజాపాలనపై ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న ఆదరణను చూసి వోర్చుకోలేక బిఆర్‌ఎస్ నాయకులు కేటిఅర్ ప్రజలని రెచ్చగొట్టాలని చూస్తున్నారనిప్రజలు బిఆర్‌ఎస్ చేసే సత్యదూరమైన నిందనలని నమ్మరని పాండురంగా రెడ్డి అన్నారు.

# ఎంఎంసి నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 21); మీర్ పేట్ మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన నిర్మాణ కార్యాలయాన్ని నెల రోజుల్లో పూర్తి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలిస్తూ కాంట్రాక్టులాకు ఆదేశించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన కార్పొరేషన్ భవన నిర్మాణ పనులను ఆదివారం తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం సకల సౌకర్యాలు కల్పించి,అందుబాటులో ఉండాలని కార్యాలయ నూతన భవనానికి శ్రీకారం చుట్టినట్లు అమే తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్ ,బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి,మాజీ అధ్యక్షురాలు లావణ్య,కార్పొరేటర్లు,అధికారులు ఉన్నారు.

# నేడు అన్నోజిగూడలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21): కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో రూ.30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా నేడు ఉదయం 10:30 గంటలకు ప్రారంభం అవుతుందని సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీరామ మహా జప యజ్ఞనికి హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ సునీత రెడ్డి



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్‌లో నిర్వహించిన శ్రీరామ మహా జప యజ్ఞ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి. శ్రీరాముడి రామరాజ్యం పాలన ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వికారాబాద్ మండలం కొటాలగూడా(లాల్సింగ్ తాండ) కు చెందిన సభావత్ శాంతి, హరినాయక్ మనవరాలు సభావత్ సహస్రా చౌహన్ మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రాఘవన్ నాయక్, రాములు నాయక్, రామచంద్రారెడ్డి, కిషన్ నాయక్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఓటర్ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాలి

★ ఆర్డీవో విజయ కుమారి



ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డిఓ విజయకుమారి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21): ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా బూత్ స్థాయి అధికారులు పనిచేయాలని ఆర్డిఓ విజయ కుమారి అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని 135,142 బూతులలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఓటరు నమోదు, ఓటర్ ఐడి కార్డులో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని బిఎల్‌ఓలకు సూచించారు. ఓటరుగా రెండుసార్లు నమోదు అయినట్లయితే వాటిని పరిశీలిం చాలని అదేవిధంగా 20 సంవత్సరాలు దాటిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు అయితే వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు, దిద్దుబాట్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లో ద్వారా వస్తున్న దరఖాస్తులపై కలెక్టర్ బిఎల్‌ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్, ఆర్ఐ సీనప్ప, ఖాజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌కు ఉత్కృష్ట సేవా పథకం



అవినాష్ మహంతి అభినందిస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 21): చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బాలయ్య ఉత్కృష్ట సేవా పథకం అవార్డును అందుకున్నారు. ఈయన 2000-2005 సంవత్సరం వరకు దోమ, 2005- 2011 వరకు పరిగి,2011-2012 శంకర్పల్లి, 2012 -2017 వికారాబాద్,2018 నుంచి సైబరాబాద్ మైలారదేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్,కోర్టు విధులు,కేసుల విచారణలో సత్ప్రవర్తతో ఎలాంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వర్తించారు.కోర్టు,పోక్సో కేసులనందు శిక్షలు పడ్డాయి. ఈయన గతంలో పోలీసు ఉన్నతాధికారులు సజ్జనర్ చేతుల మీదుగా 2020లో స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా 2023లో అవార్డులు అందుకున్నారు. తాజాగా అవినాష్ మహంతి చేతుల మీదుగా ఉత్కృష్ట సేవా పథకం అవార్డు అందుకున్నారు.



2020లో సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం.